క్లుప్తంగా

ముగిసిన వారోత్సవాలు

కల్వకుర్తిరూరల్: వాసవీక్లబ్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రసేన్ గుప్త జయంతి వారోత్సవాలు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా సేవాసంకల్ప్ జూలూరు రమేష్ బాబును సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు శివ జగదీశ్వర్, ఇరువెంటి రమేష్, కల్మిచర్ల గోపాల్, క్లబ్ అధ్యక్షుడు చిదిరె శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శ్రీధర్, ఆంజనేయులు, అశోక్,ఎం అశోక్, సంతోష్, కృష్ణయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన విత్తనాల అమ్మకం

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో జూలైలో కృష్ణవేణి కంపెనీకి చెందిన ఓమ్–3 రకానికి చెందిన మిరప విత్తనాలు సిద్దాపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు కొనుగోలు చేశాడు. నెల రోజుల వరకు విత్తనాలు మొలకెత్తలేదు. ఫర్టిలైజర్ దుకాణ యజమానిని ప్రశ్నించడంతో ఎవరికి తెలియకుండా రైతుకు కొంత డబ్బు ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై మండల వ్యవసాయాధికారి కృష్ణయ్యను వివరణ కోరగా సమాచారం తెలిసిన వెంటనే ఫర్టిలైజర్ దుకాణంలో లాట్ నంబర్లను పరిశీలించామన్నారు. పూర్తిగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని వివరించారు.

పోస్టర్లు విడుదల

కొల్లాపూర్: ఈనెల 22, 23 తేదీలలో కొత్తగూడెంలో నిర్వహించనున్న ఏఐటీయూసీ రాష్ట్ర ఆటో, క్యాబ్ ప్రైవేటు మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ మూడో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిరణ్‌కుమార్, శివశంకర్‌లు విడుదల చేశారు. యూసుఫ్, నాయకులు దాసు, చంద్రయ్య, గద్దప్ప, రాముడు, రాజు, సత్తి, వినయ్ ఉన్నారు.

ఏఈఈ ఉద్యోగానికి ఎంపిక



వంగూర్: ఇటీవల వెలువడిన గ్రూప్–4 ఫలితాల్లో మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గుజ్జరి తేజశ్రీ ప్రతిభ కనబర్చి జెన్‌కోలో ఏఈఈగా ఉద్యోగానికి ఎంపికైంది. తేజశ్రీ ఉద్యోగానికి ఎంపిక కావడంతో తల్లిదండ్రులతో పాటు, గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

అచ్చంపేట రూరల్: అక్రమంగా ఆటోలో తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. స్టేడియం సమీపంలో వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా అచ్చంపేటకు చెందిన ఓ వ్యక్తి ఆటోలో రెండు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించారు. ఆటోతో పాటు డ్రైవర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ హేమ్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాము తెలిపారు.

మహబూబ్‌నగర్‌కు తరలిన నాయకులు

పెంట్లవెల్లి: ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలని కోరుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించే మాలల చైతన్య సభకు పెద్ద ఎత్తున మండలంలోని పలువురు మాల చైతన్య సంఘం నాయకులు బయలుదేరి వెళ్లారు. మండల అధ్యక్షుడు మూలెకుమార్, ఎర్ర శ్రీను, నాగరాజు, రాజు, రామకృష్ణ, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

జెండాల ఆవిష్కరణ

కల్వకుర్తిరూరల్: మండలంలోని జంగారెడ్డిపల్లి, ముకురాల గ్రామపంచాయతీల పరిధిలో సీపీఎం మహాసభల సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో సీపీఎం జెండాలను ఆవిష్కరించారు. 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

గుండె చికిత్స శిబిరం ప్రారంభం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని శశాంత్ నర్సింగ్ హోం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన గుండె చికిత్స శిబిరాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి క్యాంపును ప్రారంభించారు. 162 మందికి 2డీ ఈసీహెచ్, 122 మందికి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా లయన్స్ భవనంలో 45 మంది రక్తదానం చేశారు. వెంకట్‌రెడ్డి, మహేష్, నర్సింహా, విష్ణు, జూలూరు రమేష్‌బాబు, బండెల రామచంద్రారెడ్డి, బావాండ్ల వెంకటేష్, పీఆర్‌ఓ పాషా, సత్యం, లింగయ్య, కొండల్‌రెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు.

కడీల తొలగింపును అడ్డుకున్న తండావాసులు

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండ పేట గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలో ఆవాస ప్రాంతమైన ఠాగూర్ తండాకు సమీపంలో ఉన్న అడ్డగుట్టపై అనుమతులు లేకుండా కొందరు రాతి కడీలను తొలగిస్తున్నారు. దీంతో ఠాకూర్ తండావాసులు వారిని అడ్డగించి వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాల వారిని నచ్చజెప్పి పంపించారు. తండావాసులు కిరణ్, విజేందర్, రమేష్, తిరుపతి, లచ్చిరాం, శ్రీను దేవేందర్, సాయి పాల్గొన్నారు.





అచ్చంపేట భక్తమార్కండేయ శివాలయంలో ..



బల్మూర్ కొండనాగులలో..



మన్ననూర్ అంబేద్కర్ కాలనీలో..



వెల్దండలో..

విఘ్నేశ్వరా పాహిమాం

- మండపాల్లో ప్రత్యేక పూజలు
- కొనసాగుతున్న గణేశ్ ఉత్సవాలు

సాక్షి, నెట్‌వర్క్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథులు కొలువుదీరారు. మండపాలను వివిధ రకాల విద్యుదీపాలతో అలంకరించారు. భక్తిగీతాలను ఆలపించారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

■ నాగర్‌కర్నూల్ హౌసింగ్ బోర్డు కాలనీలో వినాయకుడ ప్రత్యేక పూజలు అందుకున్నాడు.

■ అచ్చంపేటలో పలు మండపాలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పలు సంఘాల ఆధ్వర్యంలో మట్టి వినాయకులను ప్రతిష్ఠించి నైవేద్యాన్ని సమర్పించి పంచిపెట్టారు. భక్తమార్కండేయ శివాలయంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు.

■ తాడూరు మండల కేంద్రంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి మాజీ ఎంపీటీసీ రేణుక, యువకులు నరేందర్, మల్లయ్య, మల్లేష్, రాము పూజలు చేశారు.

■ తెలకపల్లి గౌరారంలో సాయిలింగేశ్వర దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

■ బిజినేపల్లి మండల కేంద్రంతో పాటు పాలెం, మంగనూర్, నందివడ్డెమాన్, వెల్గొండ, వట్టెం, లట్టుపల్లి, గుడ్లనర్వ, ఖానాపూర్, శాయిన్‌పల్లి, గంగారం గ్రామాల్లో భారీ గణపథులను ఏర్పాటు చేశారు.

■ కొల్లాపూర్ మండలం చుకాయపల్లిలో గ్రామస్తులకు ఉండ్రాళ్ల పాయసం, ప్రసాదాలు పంపిణీ చేశారు. పట్టణంలోని శివగంగ యువకబృందం ఏర్పాటు చేసిన దేవాలయ ముఖద్వార మండపం అందరిని ఆకట్టుకుంటోంది.

■ పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాములలో వీర హనుమాన్‌యూత్ ఆధ్వర్యంలో గణనాథుడిని ప్రతిష్ఠించారు.

■ కల్వకుర్తి హనుమాన్ దేవాలయంలో, వాసవీనగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు కొనసాగాయి. భారీ అతిభారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. యువకులు కోలాటాలు, మహిళలు బొడ్డెమ్మలు ఆడారు.

■ ఉప్పునుంతల మండల వ్యాప్తంగా యువజన, కుల సంఘాలు, గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు.

■ దోమలపెంట, ఈగలపెంట జెన్‌కోకాలనీలో మట్టి విగ్రహాలకు భూగర్భ కేంద్రం సీఈ రామసుబ్బారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

■ మండలంలోని జూపల్లి, చారకొండ తిమ్మాయిపల్లి, సిర్సనగండ్ల, గోకారం, తండాల్లో బొజ్జ గణపయ్యలు కొలువుదీరారు.

■ మన్ననూర్‌లో మొత్తం 12 భారీ వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఇళ్లల్లో మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకొని కుటుంబసమేతంగా పూజలు చేశారు.

■ పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, మాధవస్వామినగర్, జటప్రోలు, కొండూరు గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది

■ వెల్దండ, బల్మూరు, కోడేరు మండలాలో ఏకదంతుడికి పూజచేసి నైవేద్యాన్ని సమర్పించారు. కుటుంబసమేతంగా హాజరయ్యారు.



నాగర్‌కర్నూల్ హౌసింగ్ బోర్డు కాలనీలో పూజలు చేస్తున్న యువకులు



ఉప్పునుంతల మండలం కొరటికల్‌లో..



చారకొండ మండలం జూపల్లిలో..



కల్వకుర్తి హనుమాన్ దేవాలయంలో..



ఈగలపెంట జెన్‌కో కాలనీలో..



తాడూరులో ..



తెలకపల్లి గౌరారంలో..



పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాములలో..



అచ్చంపేట మధురానగర్ కాలనీలో..



పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరంలో ..



కొల్లాపూర్‌లో..



కల్వకుర్తి వాసవీనగర్‌లో..



బిజినేపల్లి మండలం వెల్గొండలో..

లింగోజీరావుకు నివాళి



తెలకపల్లి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సీపీఎం నాయకుడు లింగోజీరావు 11వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలంలోని గడ్డంపల్లి లో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాసులు నివాళులర్పించారు. రజాకర్లకు, జమీందార్ల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిచ్చయ్య, నిరంజన్, గోపస్ లక్ష్మణ్, జగదీశ్, రామకృష్ణ, కాశన్న, బాలీశ్వర్, లక్ష్మి, జానకిరాములు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

దోమలపెంట: కటకం రాములమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. దీంతో ఆదివారం 63 మందికి కంటి అద్దాలను ఉచితంగా కటకం వెంకట్ కుటుంబ సభ్యులు అందజేశారు.

రక్తదాన శిబిరం ప్రారంభం



అచ్చంపేట రూరల్: పట్టణంలోని బీజాన్ బీ మజీద్ వద్ద జీఎస్‌ఆర్‌ఎఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ శ్రీనివాసులు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జీఎస్‌ఆర్ ఎఫ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు బాబా, మక్బూల్, సయీద్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చారకొండ: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని జూపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎండీ నజీర్(40)కు ఇన్‌ఫెక్షన్ కారణంగా హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి వైద్యులు కాలును తొలగించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

దుకాణంలో షార్ట్‌సర్క్యూట్

కల్వకుర్తి టౌన్: షార్ట్‌సర్క్యూట్‌తో పట్టణంలోని బస్ డిపో ఎదురుగా ఉన్న వెంకటేశ్వర బుక్ సెంటర్‌లో ఉన్న పుస్తకాలు, సామగ్రి దగ్ధమైన సంఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం షార్ట్‌సర్క్యూట్ కారణంగా బుక్ సెంటర్‌లో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. రూ. లక్ష వరకు ఆస్తినష్టం వాటిల్లిందని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అలుగు పారిన కత్వ

చారకొండ: కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని ఆయా గ్రామాల్లో చెరువుల్లోకి, కుంటల్లోకి స్వల్ప నీరు చేరింది. శనివారం రాత్రి కురిసిన వర్షాలకు చెరువుల్లోకి భారీగా నీరు చేరి మండల కేంద్రంలో ఉన్న వాగు నిండి కత్వ అలుగు పారింది. వెల్దండ మండలంలోని భైరాపూర్ వాగు పొంగి పొర్లడంతో మండలంలోని చంద్రాయన్‌పల్లి, గోకారం, ఎర్రవల్లి గ్రామాల నుంచి వెల్దండ గ్రామాలకు వెళ్లే రోడ్డుపై ఉన్న బిడ్జి దెబ్బతినడంతో ఆయా గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండలంలోని శనివారం రాత్రి 63.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు ఏఎస్‌ఓ విక్రమ్ రెడ్డి తెలిపారు.

వర్షాలకు దెబ్బతిన్న కేఎల్ఐ కాల్వలు



లింగాల: మండలంలోని పలు గ్రామాలను కలుపుతూ ఏర్పాటు చేసిన కేఎల్ఐ కాల్వలు ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అంబట్‌పల్లి శివారులో ఉన్న కాల్వలలో నీటి పారుదల చాలా వరకు తగ్గడంతో రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. కాల్వల లోపలి భాగం నాసిరకంగా ఉండడంలో వర్షాలకు మట్టి జారడం, రాళ్లు కూలి పోయి కాల్వలలో పడడం, చెట్లు తెగి పడడంలాంటి సమస్యలు రావడంతో ఎక్కడి నీరు అక్కడే ఉండి పోతుందని, నీరు సజావుగా కాల్వలలో పోవడం లేదని రైతులు తెలిపారు. చెత్తా చెదారంతో కాల్వలు నిండి పోవడం సమస్యగా మారిందని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కాల్వలను శుభ్రం చేయించి నీరు సక్రమంగా పారే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సామూహిక వ్రతాలు

తాడూరు: మండలంలోని సిర్సవాడలో ఆదివారం ప్రత్యేక పూజలు, హోమాలు, సామూహిక వ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాల వితరణ చేశారు. పూజారి కపిలవాయి జగదీశ్వరాచారి, తదితరులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్: పట్టణంలో సత్యసాయిబాబా జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఇంటింటా వ్రతాలు నిర్వహించారు. సత్యసాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

అనాథ శిశువుకు ఆర్థికసాయం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్లలో నాలుగు నెలల కిందట మాచుపల్లి నిఖిత అనారోగ్యంతో చనిపోయింది. మృతురాలికు 9 నెలల ఆడ శిశువు ఉంది. ఈ మేరకు మానవత దృక్పథంతో పానుగల్ మండలం రేమొద్దుల గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం రూ.10వేలు చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. యూత్ అధ్యక్షుడు అశోక్, సభ్యులు గిరి, కృష్ణ, రాములు, పరమేష్ అంజి పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

అచ్చంపేట రూరల్: ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, ఆయా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఈఈ నరేందర్ జీవితం ఆదర్శం

మన్ననూర్: ఏఈఈ నరేందర్ జీవితం ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మన్ననూర్‌లోని గిరిజన భవనం సమీపంలో నిర్మించిన ఏఈఈ నరేందర్ స్మారక స్తూపాన్ని కుటుంబ సభ్యులు, సీపీఎం నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 20 ఏళ్ల పాటు పంచాయతీరాజ్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ విధులు నిర్వర్తించిన ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. సీపీఎం రాష్ట్ర నాయకుడు కిల్లే గోపాల్, దేశ్యనాయక్, పర్వతాలు, మల్లేష్, గోపాల్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అమ్రాబాద్: మిలాద్ ఉన్‌నబీ కమిటీ, యువ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15న మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మొత్తం 80 మంది పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అభినందించారు. అనంతరం అమ్రాబాద్ సమీపంలోని పల్లగుట్ట వద్ద మినీ స్టేడియం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు.

వంతెనను పరిశీలించిన అధికారులు

వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి బొల్లంపల్లి చెరువు నిండి అలుగు పారింది. దీంతో భైరాపూర్–చారకొండ వెళ్లే రహదారిలో భైరాపూర్ వద్ద వాగుపై ఉన్న బ్రిడ్జి కొట్టుకుపోయింది. ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని గాన్‌గట్టుతాండ వాగు, బొల్లంపల్లి, రావిచెట్టుబావితండా, భైరాపూర్ వాగులో నీటి మట్టం పెరగడంతో రోడ్లను అధికారులు మూసివేశారు. తహసీల్దార్ రవికుమార్, సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్‌ఐ కురుమూర్తి వాగులను పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. అదే విధంగా బ్రిడ్జిలను సంబంధిత అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఈ మహేందర్, ఆర్‌ఐ శంకర్‌నాయక్, పోలీస్ సిబ్బంది కృష్ణ, గోపి, నాగరాజు, తదితరులు ఉన్నారు.



గాన్‌గట్టుతండా వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న తహసీల్దార్ రవికుమార్

దాడులు అరికట్టాలని దళితుల వినూత్న నిరసన



తాడూరు: దాడులను అరికట్టాలంటూ కోరుతూ డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం దళితులు మండలంలోని అంతారంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వినాయకుడికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో అన్ని కులాల కంటే ముందుగా నిమజ్జన ఉత్సవాలు చేస్తే దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో జరిగిన ఘటనలు దృష్టిలో ఉంచుకొని మళ్లీ పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నాయకులు వెంకటయ్య, బంగారయ్య, లక్ష్మణ్, రాహుల్, సాయితేజ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు



పెద్దకొత్తపల్లి: మండలంలోని చెన్నపురావుపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అనాథ రాములు(60) శనివారం తెల్లవారుజామున చనిపోయాడు. ఎస్‌ఐ, సిబ్బందితో కలిసి మృతదేహానికి సాంప్రదాయప్రకారంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి, రజాక్, కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

వెల్దండ: మండలంలోని రాచూర్‌లో రజియాబేగం సంబంధించిన ఇల్లు కూలిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం అర్ధరాత్రి భారీ వర్షం కురవడంతో రజియాబేగం మట్టి ఇల్లు ఆదివారం ఉదయం కూలింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది. రెవెన్యూ అధికారులు వివరాలను నమోదు చేసుకున్నారు.